**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.28-10-2020న బుధవారం ఉదయం గం.11-30 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

1/74- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని ది కృష్ణా డిస్ట్రిక్ట్ మిల్క్ ప్రొడక్ట్స్ మ్యుచువల్లి ఎయిడెడ్ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ (విజయ డైరీ) వారు తాము ప్రతిరోజు వివిధ గ్రామాల నుండి సుమారు 3 లక్షల లీటర్ల పాలను సేకరించి వాటిని తమ కర్మాగారము నందు శుద్ధి చేసి వేస్ట్ వాటర్ ను కాలువల ద్వారా సమీపములోని బుడమేరు నందు కలుపుట జరుగుచున్నదని విజయవాడ నగరపాలక సంస్థ సమీపములోని జక్కంపూడి నందు గల సుయజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్.టి.పి) నకు అనుసంధానము చేయవలసినదిగా కోరుతూ సంబంధిత చార్జీలు చెల్లించగలవారమని అర్జీ ద్వారా తెలిపినారు.

ఈ విషయమై తగు సూచనల కొరకు సిద్దార్థ ఇంజనీరింగ్ వారికి, ఎన్.సి.పి.ఇ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండియా లిమిటెడ్, హైదరాబాద్ వారికి లేఖలు వ్రాయగా వారు తగు సూచనలు చేసియున్నారు. మిల్క్ ప్రాజెక్ట్ నుండి ప్రతి రోజు సుమారుగా 1.5 లక్షల నుండి 2 లక్షల లీటర్ల వరకు వేస్ట్ వాటర్ విడుదల కాబడును. సదరు వేస్ట్ వాటర్ ను మిల్క్ ప్రాజెక్ట్ నుండి కబేళా రోడ్డు నందు గల యు.జి.డి సంపు వరకు 200 mm dia D.I (సల్ఫేట్ రెసిస్టంట్ పైప్) ది కృష్ణ డిస్ట్రిక్ట్ మిల్క్ ప్రొడక్ట్స్ మ్యుచువల్లి ఎయిడెడ్ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ (విజయ డైరీ) వారి స్వంత ఖర్చులతో వేసుకొనవలెను.

విజయవాడ నగరపాలక సంస్థ యు.జి.డి బైలా నందు పారిశ్రామిక వినియోగమునకు ఛార్జీలు లేనందున హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సుయజ్ బోర్డు వారి ప్రొసీడింగ్స్ ప్రకారము 1 కిలో లీటర్ నకు రూ.100/- చొప్పున ప్రతి నెల వారు విడిచిపెట్టిన వేస్ట్ వాటర్ కు పన్ను రూపములో చెల్లించవలెనని మరియు డొనేషన్/డిపాజిట్ నిమిత్తము పారిశ్రామిక క్యాటగిరిలో రూ.25 లక్షలు నగరపాలక సంస్థకు చెల్లించవలెనని సదరు మొత్తమును ది కృష్ణా డిస్ట్రిక్ట్ మిల్క్ ప్రొడక్ట్స్ మ్యుచువల్లి ఎయిడెడ్ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ (విజయ డైరీ) వారి నుండి వసులు చేయుటకు మరియు మిల్క్ ప్రాజెక్ట్ నుండి కబేళా రోడ్డు నందు యు.జి.డి సంపు వరకు పైప్ లైన్లు ది కృష్ణా డిస్ట్రిక్ట్ మిల్క్ ప్రొడక్ట్స్ మ్యుచువల్లి ఎయిడెడ్ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ (విజయ డైరీ) వారి స్వంత ఖర్చులతో వేసుకొనుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందుంచటమైనది.
(ఆర్.సి.ఇ6-115572/20)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ.
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**టు:**
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా.

తేది.28-10-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.28-10-2020 బుధవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

ది.28-10-2020 బుధవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన
కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానము

| | |
|---|---|
| 1/74 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.